# భారతీ ప్రాభవం



బయ్యారపు చినమల్లేశ్వరరావు

# విషయసూచిక

## అఖండ తత్వం


| | | పేజి |
|---|---|---|
| 1. | అమరగాథలు | 19 |
| 2. | త్యాగధనులు | 19 |
| 3. | భారతరత్నాలు | 20 |
| 4. | జీవశక్తి | 20 |
| 5. | భారతీయునిగా | 21 |
| 6. | విదేశాల్లో మన భావన | 21 |
| 7. | ఏకతత్వం | 22 |
| 8. | భారతీయ జీవనం | 23 |
| 9. | మనదేశకీర్తి | 24 |
| 10. | యోగవిద్య మహిమ | 24 |
| 11. | భారతీయ తత్వం | 25 |
| 12. | జగమంత కుటుంబం | 25 |
| 13. | భారతీయ గురువులు | 26 |
| 14. | ఊరంత కుటుంబం | 26 |
| 15. | పెద్దబాలశిక్ష | 27 |
| 16. | సహజధర్మం | 27 |
| 17. | జననీ జన్మభూమి | 28 |
| 18. | తల్లి మనసు | 29 |
| 19. | మండువా లోగిలి | 29 |
| 20. | ప్రభాతవేళ మా ఊరు | 30 |
| 21. | మా ఊరి కాకి | 30 |
| 22. | మా గ్రామంలో డాబాపై నుండి | 31 |
| 23. | మమతల మాగాణి | 32 |
| 24. | సంక్రాంతి (జయనామ) | 33-35 |
| 25. | అత్తల సంక్రాంతి | 36 |
| 26. | ఆచారం | 36 |
| 27. | భారతం | 37 |
| 28. | జాతీయ గీతము పౌరబాధ్యత | 37 |
| 29. | సెయింట్ లూయిస్ ఆర్చి - అద్భుత సాంకేతిక సృష్టి | 38 |
| 30. | అమెరికా స్వాతంత్ర్య సంబరాలు | 39 |
| 31. | జగతి కూర్పు | 40 |
| 32. | కొన్ని కందములు | 41, 42 |
| 33. | వసంత శోభ | 43 |

## ఆధ్యాత్మిక బంధం


1. గణపతి ఘనత 44
2. మా యిలవేల్పు చెందుర్తి దుర్గమ్మ 44
3. చెందుర్తి నూకాలమ్మ జాతర 45
4. తోటపల్లి దర్శనం 46
5. మట్టి విగ్రహాలు -పర్యావరణం 46
6. శ్రావణలక్ష్మి 47
7. కొలువైన వినాయకుడు 47
8. మావీధి వినాయక సంబరం 48
9. వనదుర్గా మహోత్సవాలు 49
10. కోటి దీపోత్సవం (1) 50
11. కోటి దీపోత్సవం (2) 50
12. మా అపార్టుమెంటులో వినాయక ఉత్సవం 51, 52
13. తోటపల్లి మల్లికార్జునుడు 53
14. నాగుల చవితి 53
15. కార్తీక సందేశం 54
16. టి.వీలో చూచి 54
17. హరిహరక్షేత్రం శ్రీహరిపురం 55
18. గవరప్రశస్తి 55
19. నాగులకొండ శివుడు 56
20. ఫాల్గుణ పౌర్ణమి నాటి గోదావరి హారతి 57
21. ఎర్రవల్లి యాగము 57
22. విష్ణు విలాసం 58
23. 2015 ప్రారంభ సందడి 58
24. బతుకమ్మ పండుగ 59
25. తెలంగాణ పుట్టినరోజు సంబరాలు 59
26. తరుణ దీపావళి 60
27. తెలంగాణా కుంభమేళా 61

## వాతావరణం - బ్రతుకుతెరువు


| | | |
|---|---|---|
| 1. | తొలకరివాన | 62 |
| 2. | వడగండ్ల వాన | 63 |
| 3. | నేపాలు భూకంపాలు | 63 |
| 4. | ఆరోజుకు రాణి - రాజు | 64 |
| 5. | హుద్‌హుద్ తుఫాను విశాఖపట్నం | 64-66 |
| 6. | సేల్స్‌గర్ల్స్ ప్రాధాన్యత | 67 |
| 7. | ఉత్తరాంధ్ర శ్రమ జీవనం | 68 |
| 8. | ఫోర్తుక్లాసు | 69 |
| 9. | పెన్షనుస్తుతి | 69 |
| 10. | చెదలు | 70 |
| 11. | కాలం మార్పు | 70 |
| 12. | గ్లోబల్ వార్మింగు | 71 |
| 13. | అకాల వర్షం | 71 |
| 14. | సాధారణ జీవితం | 72 |
| 15. | మెట్టరైతుల మేటి తత్వం | 72 |


## రాజనీతి - లోక రీతి


| | | |
|---|---|---|
| 1. | భారత వారధి | 73 |
| 2. | అబ్దుల్ కలామ్ | 74 |
| 3. | మోడీ న్యూయార్కు ప్రసంగం | 75 |
| 4. | జాతీయ రహదార్లు వాజ్‌పాయ్ కల | 76 |
| 5. | ఆంధ్ర రాజధాని | 76 |
| 6. | స్వార్థపరుల లక్షణం | 77 |
| 7. | మూలపడిన మూలాలు | 77 |
| 8 | పల్లెగతులు | 78 |
| 9. | సారాంశం | 78 |
| 10. | టెక్నికు బ్రతుకు | 79 |
| 11. | నేరాలు - బేరాలు | 79 |
| 12. | పరభాషా ప్రభావం | 80 |
| 13. | ఆధునిక దినచర్య | 80 |
| 14. | మెహర్బానీ | 81 |
| 15. | పంటమార్పిడి | 81 |
| 16. | ఇదీ విషయం | 82 |
| 17. | మధన చేయండి | 82 |
| 18. | ఆత్మవిమర్శ | 83, 84 |

## తెలుగు వెలుగులు


1. కాకర్లపూడి కల్యాణశోభ (కాకినాడ) 85
2. నిమ్మగడ్డవారి కల్యాణశోభ (విశాఖపట్నం) 85
3. కొరిపెల్ల వారి కల్యాణశోభ (హైదరాబాద్) 86
4. ఆంధ్రా స్వాతిముత్యం 87
5. కాళ్లతో కవిత 87
6. తెలుగు చేనేత కళ 88
7. దక్షిణాసియా అందాల సుందరి 88
8. డాక్టరు శ్రీ పి.వి.ఎన్. రాజుగారు 89
9. శ్రీ రఘునాథరావుగారు 89
10. శ్రీమతి & శ్రీ గూడూరి మార్గము 90
11. శ్రీ రెడ్డి గారి సేవలు 91
12. మా సోదరుడు బైరెడ్డి 91
13. శ్రావణలక్ష్మి దీవెన 92
14. శ్రీనాథునికి సీసారాధన 92
15. ఫ్యామిలీ డాక్టర్ 93
16. ధన్వంతరి వారసులు 93
17. వైద్యనారాయణులు 94
18. మల్లాది ప్రతిభ 95
19. ఓలేటి విద్వత్తు 95
20. జయగంట 96
21. అవధానరాజు 97
22. అష్టావధానం 97
23. రంజాను సందడి 98
24. ప్రభుదాసు మాస్టారు (చెందుర్తి) 98
25. క్రీస్తు మార్గములో 99
26. ఆశీర్వచనమ్ 99
27. స్వర్ణపురి పార్కు 100
28. సందేశం 100
29. మంగళాశాసనం 101,102
30. హరికథా కల్యాణం 103
31. బ్రహ్మోత్సవం 104
32. రంజాను - బోనాలు 104
33. శ్రీమతి & శ్రీ చెరుకూరికి ఆశీస్సులు 105
34. నవరాత్రి - బక్రీద్ 105
35. మా వాడ గణపతి 106
36. రజనీ విలాసం 106
37. సత్యవేదిక 107
38. శ్రీ బుచ్చన్నగారు 107
39. ఇలలో దేవతలు 108
40. అమ్మభాష 108

## అఖండ తత్వం....

### 1. అమరగాథలు



సీ॥ అన్నదమ్ముల మధ్య అనుబంధ వేదికే
రామాయణంబను రమ్యగాథ
దాయాదుల నడుమ ధర్మ సంస్థాపనే
భారతం బనునట్టి బ్రతుకు గాథ
శ్రీకృష్ణ లీలల సృష్టి చిత్రమ్ములే
భాగవతమనెడి రాగ ఝురులు
కదనరంగమునందు కార్యనిర్వహణయే
గీతయను భగవద్గీత సుధలు

తే॥గీ॥ అమర గాథల మధ్యన అన్వయమ్ము
అంతరంగములందున అనుభవమ్ము
శాస్త్ర బద్ధము జేసిన సత్యగుణము
సాధు సంస్కార భారతి సారమిదియె!

### 2. త్యాగధనులు



సీ॥ తన నోటి కూటిని తాబెట్టు నెవ్వండు?
రంతి దేవుడనెడి రాజు తప్ప
సత్య దీక్షను బూను సాహిసి ఎవ్వండు?
ప్రభల హరిశ్చంద్ర ప్రభువు తప్ప
తనువును కోసిచ్చు త్యాగమూర్తి ఎవరు?
వైభవ శిబిచక్రవర్తి తప్ప
మూడడుగుల నేల ముదముగ నెవడిచ్చు?
దాత 'బలి' యనెడి నేత తప్ప

ఆ॥వె॥ ధర్మనిరతి కొరకు త్యాగాలు చేసిన
పుణ్యమూర్తులకిది పురిటి గడ్డ
అఖిల జగతి సుఖము నావిష్కరించిన
చరిత కలిగినట్టి భరతగడ్డ।

## 3. భారత రత్నాలు



సీ॥ సరిహద్దు కాపలా సాహసకృత్యాలు
అరచేతి ప్రాణాల ఆటలేను
త్రివిధ దళములందు వివిధ సేవలు గూడ
బహువిధ గండాల బాటలేను
దేశ కార్యములందు దేహమ్ము చాలించు
పుణ్య జీవులు నిత్య పూజ్యులేను
వీరసైనికులంత భారత రత్నాలు
జనగణమన వంటి స్వరములేను

ఆ॥వె॥ ఎక్కడైన గాని, ఏరీతిగానైన
కాపుకాయువారు గోపురాలె।
అట్టి వారినెల్ల, అనునిత్యము తలంచి
గౌరవించ వలెను ఘనముగాను

## 4. జీవశక్తి



సీ॥ ఆహారమన్నది ఆ బ్రహ్మ రూపమ్ము
జీవక్రియను జేయు జీవశక్తి
పంటధాన్యములందు, పండ్లుకూరలయందు
ఆకులలము లందు అమరియుండు
మోతాదు విధమున మూడుపూట్ల తినగ
శారీరక శ్రమకు శక్తి నొసగు
హెచ్చుతగ్గులయిన ఇచ్చును ఇబ్బంది
ఆరోగ్యపరముగా హానిజేసి

ఆ॥వె॥ పాళ్లు తెలుసుకొనుచు పద్ధతిన్ భుజియించ
మేలు జీవితమ్ము వీలుచేయు
విష్ణు మాయలోన వింతలు ఇట్లుండు!
ప్రకృతిని వివరించి పఱగుచుండు

# ఆధ్యాత్మిక బంధం...

## 1. గణపతి ఘనత



సీ॥ ఖైరతాబాదులో కైలాసపుత్రుండు
హైదరాబాదులో అద్భుతమ్ము
ఆబాల గోపాల మాడిపాడిన తీరు
హైందవ సంస్కృతి కద్దమేను
తాజాగ తెచ్చిన తాపేశ్వరములడ్డు
భారతీయులవంట భాగ్యమేను
అరచేతిలో బెట్ట నారుటన్నుల లడ్డు
మంచిగా చేసిన మల్లిబాబు

ఆ॥వె॥ విగ్రహమ్ము నంత నిగ్రహమ్ముగ చేసి
పగలు రేయి యనక పాటుపడిన
కార్యకర్తలంత కారణజన్ములే!
భక్తి మ్రొక్కు చుంటి వారినెల్ల

## 2. మా యిలవేల్పు చెందుర్తి దుర్గమ్మ



సీ॥ జాతితత్వముదెల్పు జాతీయ రహదారి
రహదారి ప్రక్కనే రక్షరేఖ
అటువెళ్ళు వారిని అహరహం కాపాడు
చందుర్తి దుర్గమ్మ చంద్రవదన
మహిమరూపును దాల్చి మంచిని పెంచగా
కుగ్రామముదలిని అగ్రమయ్యె
దారిపోవు ప్రజను దరిచేర్చి రక్షించి
చల్లని తల్లిగా శాంతి పంచె

తే॥గీ॥ చుట్టుప్రక్కల గ్రామాలు సుఖము పొంద
శాంతి భద్రత సంపద చక్కగుండ
నిత్య కల్యాణ కాంతుల నిండుదనము
ఊరి వారల కందించి ఉద్ధరించె

# 3. చెందుర్తి నూకాలమ్మ జాతర



సీ॥ లోకాల నేలేటి నూకాలతల్లికి
  చెందుర్తి పురజన సేవయిదియె
క్రొత్త అమావాస్య కొంగ్రొత్త భావాల
  గరగల సంబరం గరుడసేవ
చిన్నారి బాలల చిరతల కోపుతో
  వేద విన్యాసాల నాద ఘోష
రంగుల రాట్నాల, రాగాల డప్పులు
  చిత్ర విచిత్రాల పాత్రలలర

తే॥గీ॥ బాణ సంచాల వెలుగుల భక్తి తోడ
విద్యుదీకరణల కాంతి వింతతోడ
ఊరు ఊరంత విచ్చేసి చేరిపోవ
జనుల మనసంత ఉప్పొంగె జాగరమున



సీ॥ క్రొత్త కోర్కెలుదీర్ప క్రొత్త అమావాస్య
  కాలచక్రము తోడ కలిసి తిరగ
జరిగిన ఘటనలు జరిగిపోయినవంచు
  తత్వమ్ము బోధించి తరలుచుండె
ఆకులమాటున కోకిల పాటలు
  నూతన రాగాలు నూరుచుండె
శిశిరమ్ము తొలగగ చెట్లును చిగురించ
  వేడి వసంతుడు వేగమందె

తే॥గీ॥ పృథివియంతయు పున్నమి పూచినట్లు
వేపపూతలు తెల్లగా వెలిగిపోయె
క్రొత్త దినుసుల కలియక క్రొత్తరుచుల
మన్మథ ఉగాది పచ్చడి మహిమ దెలిపె!

# వాతావరణం - బ్రతుకు తెరువు...

## 1. తొలకరి వాన



సీ॥ భానుతాపము తగ్గి, వానదేవుడు వచ్చి
తొలకరి వానయై పలుకరించె
వాయుదేవుడు గూడ ఆయువుగా వీచి
స్వచ్ఛభారతిలోన స్వరము కలిపె
భూమాత దాహార్తి ముద్దుగా తీరగా
మట్టివాసనలతో మనసు దెలిపె
గొంతెండిపోయిన గొట్టపు బావులున్
గుక్కెడు నీళ్లతో చక్కబడియె
రైతన్న రాజుయై రాగాల మనసుతో
పొలము పనులు చేయ పరుగులెత్తె
వ్యవసాయ జనులంత వ్యవహారములు జేసి
అందుబాటు పనిని అమరిపోయె
క్రొత్త శక్తిని పొంది మెత్తగా నేలంత
విత్తనాలను జల్ల విస్తరించె
భూమి చల్లబడంగ బుద్ధులున్ మారంగ
సామాజికమ్ముగా సరళిమారె

ఆ॥వె॥ ఇట్టి రీతిలోన ఈ తొలకరి వాన
మనిషి జీవితాన మార్పుదెచ్చె
పుడమినంత గూడ పులకింపుగాజేసి
ఋతువు ధర్మములను ఋజువు పరచె

## 2. వడగండ్ల వాన

సీ॥ కాకున్నగానీ సకాలమ్ము, అరుదెంచె
మేఘుడ కాలంపు మెరుపువోలె
వడగండ్ల వానతో కడగండ్లు తీర్చగా
మారుతమ్మును గూడి హోరుపెంచి
కొండంత ఎండను ఉండలా చుట్టేసి
వేసవితాపమున్ విసిరివేసి
మోతీనగరమున మోముమొత్తెడి రీతి
వరదలై పారించె బురదనీరు

ఆ॥వె॥ సంత గూడ నేడు సంతకు వెళ్లెను
కాయగూరలన్ని మాయమాయె
ఏది ఏమియైన నించుక నయమేను
చల్లబడెను మేను చక్కగాను!

## 3. నేపాలు భూకంపాలు

సీ॥ భూకంపధాటికి భూమిపై కొరిగెను
అంతస్తు మేడలు అదిరిపోయి
శిఖరాగ్ర వృద్ధియు శిధిలమై పోయెను
పదిలమన్నది లేక పారిపోయి
నేపాలు నేలపై నెత్తురు చిందగా
మంచుముద్దలులాగ మారిపోయి
మనిషి విజ్ఞానమ్ము మనిషిని ప్రశ్నించ
శాస్త్ర మేధాశక్తి సాక్ష్యమయ్యె

ఆ॥వె॥ పగలురేయి కూడ పరుగులు పెట్టగా
బిక్కు బిక్కుమనుచు దిక్కుకనక,
ఆకువణికినట్లు అల్లాడె ప్రజయంత
అందినంత సాయమందు కొనుచు

# రాజనీతి - లోక రీతి...

## 1. భారతవారధి

సీ॥ మార్గమది అహింస, మౌనము, సత్యము
గాంధేయమనుపేర గణుతికెక్కె
పిల్లలన్ ప్రేమించి ప్రీతిని పొందెను
నెహ్రూజి భారత నేతగాను
జై జవాన్, జైకిసాన్ జగతికే జయమని
శాస్త్రీజి నినదించి శాస్త్రమాయె
ఇందిరాగాంధీజి ఇంటింట దేవతై
బడుగువారల కెల్ల వరములిచ్చె
రాజీవు గాంధీజి రాచబాటను వేసి
ఆధునికతనంత అమలుపరచె
నూతన ఆర్థిక చేతనత్వము తోడ
పీవీజి దేశాన్ని, పెంపుజేసె
సామర్థ్యమును పెంచ స్వర్ణ చతుర్భుజిన్
వాజ్‌పాయి నిర్మించి వన్నెదెచ్చె
మన్మోహనాసింగు మంచి ప్రధానిగా
సంస్కరణములన్ని సాగుజేసె

ఆ॥వె॥ దేశనేతలంత దీప్తిగా పనిచేసి
వారి వారి పరిధి బాగుచేసి
భావి భారతమ్ము బ్రతుకును సరిదిద్ది
'మేలు' చేసినారు మేటిగాను

## 2. అబ్దుల్ కలామ్



సీ॥ పుట్టినప్పుడు 'పేద' పోయినప్పుడు 'రాజు'
శ్రీ అబ్దులు కలాము క్షిపణి రాజు
స్వాభిమానముతోడ స్వయముగా కృషిచేసి
భారతీయులశక్తి పదిలపరచె
అణుశాస్త్రమందున మనశాస్త్రమును చెప్పి
గుణశాస్త్ర వేత్తగా గణుతికెక్కె
ఏకాదశిదిన మీ లోకమ్మును విడిచి
వైకుంఠనాధుని వరము పొందె
షిల్లాంగు నగరాన చివరి పాఠమ్మున
సృష్టి ధర్మమునందు పుష్టి నందె
సోమవారమునాడు సోమేశు దయనంది
గురువారమా తడా గురుని జేరె
గురువులకు గురువు గురుతరాల పరువు
రామేశ్వరంబున భూమిజేరె
ప్రాపంచ ప్రఖ్యాత ప్రభల నందినవాడు
సొంత వూరుని జేరె నంతిమమున

ఆ॥వె॥ వింత ఏమిలేదు ఇంతియే భారతం
జనని, జన్మభూమి, స్వర్గమనుచు
జన నివాళులెల్ల ఘనముగా గైకొని
విపణి జేరినాడు క్షిపణి కర్త

ఆ॥వె॥ భరతమాత కీర్తి బహుపథమ్ముల చాటి
ప్రజల హృదులలోన పదిలమంది
విశ్వవీధిలోన విశ్వరూపమునిల్పి
మనుజ ధర్మమందు మమతపంచె!

## తెలుగు వెలుగులు....

### 1. కాకర్లపూడి కళ్యాణ శోభ (11/12/13 కాకినాడ)



సీ॥ అమెరికాదేశాన ఆవాసమున్నట్టి
ఆంధ్రా చిరంజీవి ఐక్యజీవి
సంప్రదాయమునందు సంబంధమందగ
బాపిరాజుల వారి దాపు జేరె
హరిహర ఫణివర్మ సిరిశివకల్యాణి
కోలంక ప్రభువుల కోర్కె దీర్చె
విజయనామము నందు విజయాలు పొందగ
మార్గశిరమునందు మార్గమవగ

ఆ॥వె॥ బంధుమిత్ర జనము సందడి చేయగా
వేదమంత్ర గతుల వెలుగుతోడ
కాకినాడలోన కల్యాణమలరెను
వీరభద్రరాజు విజయుడాయె

### 2. నిమ్మగడ్డవారి కల్యాణ శోభ (8/12/2014) (విశాఖపట్నం)

సీ॥ కోరమాండలునంత కూర్మితో కలిపెను
వేంకటేశ్వరరావు వెదకి వెదకి
శ్రీనివాస్ పరిణయం భానుశ్రీతో జేసి
బంధుమిత్రుల కెల్ల విందుచేసె
టీ.టీ.డి మండపం కోటికాంతులు నిండ
సాంప్రదాయముతోడ స్వాగతించె
ఉలవచారుయు గూడి విలువైన రీతిలో
ఆకులో భోజనం అమృతమాయె

ఆ॥వె॥ నిమ్మగడ్డ వారు నెమ్మదిన్ గెలిచారు
వినయ విద్యతోడ అనునయమున
ఏర్చి కూర్చి పేర్చి తీర్చిదిద్దెను బాగ
గుర్తుపెట్టుకొనెడి గుణము తోడ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bharati+Prabhavam**

* * *